చెందిన డా.ఆంథోనీ పాసీ ఈ దశాబ్దాంతానికి ఈ ప్రయత్నం ఫలించవచ్చని చెబుతున్నాడు.

మరో రెండేళ్ళలో ఇందుకు సంబంధించిన ప్రయోజనకరమైన ప్రయత్నాలు మొదలవవచ్చని, వీటి ఆధారంగా మరో మూన్నాలుగేళ్ళకు ఇవి పూర్తిగా నిరూపించబడవచ్చని డా. ఆంథోనీ చెప్పారు.

అమెరికా, తదితర కొన్ని దేశాలలో ఇప్పటికే ఈ వ్యాధి సోకిన కొందరు వాలంటీర్లపై పలు ఫోటోటైప్ వాక్సీన్ పరీక్షలు జరిగాయి. ఈ హెచ్.ఐ.వి ఇన్‌ఫెక్షన్ నిర్మూలనకు ఇదివరలో వాక్సీన్ గురించిన పరిశోధనలు అంత ఫలవంతంకాలేదు.

ఒక సంవత్సరం కిందట ఈ వాక్సీన్‌ను అభివృద్ధి పరచడం సాధ్యమేనన్న సంగతిని మనం గుర్తించలేకపోయాం. ఈ మధ్య కాలంలో జరిగిన పరీక్షలు సంతృప్తికరంగా ఉండడంతో ఈ వాక్సీన్ గురించిన ఆశ చివురించింది.

69

(5వ పేజీ తరువాయి)

వారన్నారు. నిజానిజాల మాట అటుంచి శర్మ కూడబెట్టిందంతా (కూడు తినకుండా సుమండీ) 'చీమలు పెట్టిన పుట్టలు' మాదిరి పాములకప్పగించి హరీ అంటూ హరీమన్నాడు.

పాత్రలు మనం చెప్పినట్లు వింటే అది కథ అవుతుంది. కానీ పాత్రలు చెప్పినట్లు కథకుడు ప్రయాణిస్తే జీవితం అవుతుంది.

"ఒరే అనంతం.. నిన్ను సుమిత్ర ప్రేమిస్తోందిరా..."అన్నాడు బాంబు పేల్చినట్లు ఓ రోజున వేణు అనంతంతో. అనంతం నిర్ఘాంతపోయాడు.

ఇహ సుమిత్ర– కలవారింటి బిడ్డ. షోకేస్‌లోని బొమ్మ. బంగారు ముద్దుగుమ్మ. అల్లాంటి సుమిత్ర అనంతాన్ని ప్రేమించటమేమిటి? అనంతం పొట్టచెక్కలయ్యేలా నవ్వాడు. ఇహ తన క్వాలిఫికేషన్స్ ఏకరువు పెట్టాడు.. వేణు చెప్పిన దాన్లో నిజం లేదని రుజూ చెయ్యటానికి (ఆఫ్‌కోర్స్. మనస్సులో అది నిజం అయితే బాగుండునని అనిపించిందనుకోండి). అందం సంగతి ఇందాకే చెప్పాడు. ఇహ కలిమిగురించా కుచేలుడి సంతానంలో ఆఖరివాడు. కాబట్టి రూపం, ఆహార్యం తేలిపోయాయి. ఏదైనా ఆర్ట్‌లో ప్రవీణుడా.... పండిత పుత్రుడు. ఏం చూసి సుమిత్ర అనంతాన్ని ప్రేమిస్తుంది. అదే అన్నాడు వేణుతో.

అనంతం, వేణు ఒకే ఆఫీసులో చేరారు — చదువులు ఇద్దరూ సగంలో ఆపేసి. అక్కడ.. ఒక రోజున వేణు... అనంతంతో అమాంతంగా 'ఒరే అనంతం. నిన్ను చూస్తే నాకు ఈర్ష్యగా ఉందిరా' అన్నాడు. 'ఎందుకురా...' అన్నట్లు చూశాడు. 'మన టైపిస్టు కాత్యాయని నిన్ను ప్రేమిస్తోందిరా" వేణు చెంప ఛెళ్ళుమంది. "ఇల్లాంటి మాటలింకెక్కడా అనొద్దు" కాదురా.. నిన్న కాత్యాయని.. నీకిమ్మని ఈ లెటర్ నాకిచ్చిందిరా.. నీతో ధైర్యంగా చెప్పలేక 'వేణు' దౌత్యం పంపిందిరా కావాలంటే..నువ్వే చదువుకో.. అని లెటర్ అనంతానికిచ్చాడు.

## ఈవారం కథ

ప్రియమైన అనంతంగారికి—

నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. అంగీకరిస్తే వివాహం చేసుకుందాం.

ఇట్లు

భవదీయ—కాత్యాయని"

నిజానికి అనంతం ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. బదులేం చెప్పాలి. అనంతం ఆమె రాసిన ఉత్తరం ఆమెకే పంపాడు అయితే అందులోనే చిన్న చిన్న మార్పులు చేసి. 'అనంతంగారికి, అంగీకరిస్తే"అన్న పదాలకు కుండలీకరణంచేసి. 'భవదీయ'కుడు' చేర్చి కాతాయ్యని పక్కన 'అనంతం' కూర్చి.

కాత్యాయని, అనంతుల వివాహం అయింది. వేణు సంతోషించాడు. అయితే అనంతం జీవితం అనుమాన పెనుభూతానికి బలైంది.

ఇప్పటికీ అనంతానికి అర్థం కానిది ఒక్కటే..ఏ ఆధిక్యతా తన వద్దలేకపోయినా, ఏ ప్రత్యేకతా తనలో లేకపోయినా ఎందుకు వీళ్ళంతా తనచుట్టూ తిరుగుతారు.

ఈ విషయమే అనంతం అన్నాడు వేణుతో వాపోతూ.

వేణూ భుజం తట్టాడు.. అది అంతేరా.. కొన్నిటికి కారణాలు కనపించవు. నీలో ఏదో ఆకర్షణ ఉందిరా.. అన్నాడు.

కొన్ని కొన్ని సంఘటనలు చాలా ఐడెంటికల్‌గా ఉంటాయి. "నా గురించి కథ రాయవూ.." అని వేణూ ఎందుకడిగాడో ఇప్పుడర్థమైంది అనంతానికి.. ఆ కబురందగానే.

వేణు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎందుకు చేసుకున్నాడో ఎవరికీ తెలీదు.

వేణుతండ్రి కూడా.. సరిగ్గా పుష్కరం కింద ఇదే విధంగా ఆత్మహత్య చేసుకున్నాడు. అదే సమయం, అదే ప్రదేశం, అదే రోజు.. అదే విధం.

వేణూ చావుకు చలించిపోయాడు అనంతం. అల్లా విశేషంగా— నిర్జీవంగా పడి ఉన్న సమయంలో అనంతానికి రిజిస్టర్ లెటర్ వచ్చింది.. వేణూ నుండి.

"అరె.. అనంతం.. నువ్వెప్పుడూ అంటూండేవాడివి చూడు... నాలో ఏముందని వీళ్ళంతా నన్ను ప్రేమిస్తున్నారని. అదే వాళ్ళని అడిగేవాడిని. నిజానికి నేను అనసూయని ప్రేమించాను... కాదు పొమ్మంది. నువ్వంటే అనసూయకు ప్రాణం. పోనీ సుమిత్రను అడిగాను అనంతంగాడిలో ఏం గొప్పుందని వాణ్ణి ప్రేమిస్తున్నావని. 'ఇంటికి వెళ్ళి ఆలోచించుకో' అంది. చివరకు కాత్యాయిన్ని అడిగాను. ఇదేమాట. ఆమె ఏమందో తెలుసా.. 'సంపెంగలో ఏం అందం ఉంది— మొగలిలో ఏం సమ్మోహనం ఉంది.." అని ఆ ఉపమానాల్లోని అర్థం ఇప్పటికీనాకర్థంకాలేదు.

మెదడు బండబారిపోవటానికి నేను సత్యం అంత సెన్సిటివ్ కాలేకపోయాను. కనీసం శర్మలా దృష్టినంతా శ్రమించి సంపాదించటంమీద కేంద్రీకరించలేకపోయాను. అందుకేరా.. ఇవేవీ లేకుండా ఇంతమంది ప్రేమనీ (బహుశః అది నీ భార్యకు అనుమానం కావచ్చు— నీ విషయంలో నిజం కాబట్టి ఆమె బాధపడటం సహజంకావచ్చు) దోచుకున్న నువ్వంటే నాలో కలిగిన ఈర్ష్య, అసూయలను ఇంక భరించలేక— చస్తూ బతకలేక— చచ్చి బతికిపోదామని..."

ఎవరిప్రేమకి నోచుకోని నీ వేణు..

పి.ఎస్: నేనడిగినట్లు "నన్ను గురించి కథ రాస్తావు కదూ" ఈ ఉత్తరం మడిచి బల్లమీద పెట్టి దానిపైన నీ చిన్ననోట్ రాశాను 'నువ్వే రాసుకున్న నీ కథ కింద నా పేరు రాసుకున్నాను" అంతే...

కన్య: మీరు తలపెట్టిన పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి. వృత్తిరీత్యా ఎదుగుదల బాగా కుంటుబడుతుంది. మీ పిల్లలు అభివృద్ధి పథంలో నడుస్తున్నా కొన్ని కొన్ని ఇబ్బందులు తెచ్చిపెడ్తారు.

తుల: విద్యార్థులకు చాలా ప్రోత్సాహకరంగా సాగుతుంది. గృహ నిర్మాణ కార్యక్రమాలు, స్థిరాస్తి లావాదేవీలు బాగా సాగుతాయి. వ్యాపారాదుల్లో లాభార్జన బాగా చేస్తారు. ఏది పట్టుకున్నా బంగారంలా ఉంటుంది.

వృశ్చికం: కాంట్రాక్టర్లకు యోగప్రదంగా సాగుతుంది. ఆరోగ్య రీత్యా శ్రద్ధ చాలా అవసరం. మీకు రావాల్సిన ధనం రావటంలో ఏవేవో అడ్డంకులు ఎదురవుతుంటాయి. ఖర్చులు బాగా పెరుగుతాయి.

ధనుస్సు: ఎప్పటి నుంచో రావాల్సిన కొంత ధనం అందివస్తుంది. అదంతా ఖర్చులకు సరిపోతుంది. కుటుంబంలో ఇటీవల తలెత్తిన చికాకులు కొంత సమసిపోతాయి. ఆరోగ్య రీత్యా శ్రద్ధ చాలా అవసరం. ఉన్నత విద్యాభ్యాసకులు గట్టి శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది.

మకరం: కొన్ని తలపెట్టిన పనులు ఇప్పుడు కొంత వేగంగా సాగుతాయి. సంఘంలో పరువు ప్రతిష్టలు బాగా పెరుగుతాయి. ధన, కుటుంబ సంబంధమైన చికాకులు తలెత్తుతాయి. కోర్టు కేసులు అసవ్యంగా సాగుతాయి.

కుంభం: మీ వ్యాపార లేదా జీవిత భాగస్వామి కొన్ని చిక్కులు తెచ్చిపెడ్తారు. ధన సంబంధమైన ఇబ్బందులు వెంటాడుతుంటాయి. వ్యాపారాదులు సత్తవడక నడుస్తుంటాయి. కాంట్రాక్టర్లకు, హోల్‌సేల్ ఏజన్సీ వ్యాపారస్థులకు ప్రోత్సాహకరంగా గదు.

మీనం: స్థిరాస్తి వ్యవహారాలు మొండికేస్తాయి. చివరి నిమిషం వరకూ పనులు సాగుతాయా అని అనుమానంగా ఉంటుంది. అయితే ఆఖరి నిమిషంలో విజయం సాధిస్తారు. ఆరోగ్య రీత్యా శ్రద్ధ చూపండి. వృత్తి ఉద్యోగాదుల్లో శ్రమ చాలా అధికంగా ఉంటుంది. చాలా కష్టపడి పని చేయాల్సి వస్తుంది.

పాదిల శ్రీ రామమూర్తి